(5)

# సుడిగాలిలోని దీపం

రచన: శ్రీమతి ఆర్. వసంత.

ఆరోజు జరిగిన సంఘటనల వలన రాధ యింటి నుంచి బయటకు వెళ్ళింది లేదు. దశరధరావు తన కుమార్తె పెండ్లికోసం అనేక ప్రయత్నాలు చేస్తువాడు. ఇలాగ వారం రోజులు గడువ సాగింది.

ఈ వారం రోజుల్లోనూ రాధ తన బావ గోపిని చూచింది లేదు. నాలుగైదు రోజులుగా రాధ ఎల్లప్పుడూ తనగదిలో కూర్చొనే ఏడుస్తూ వుండసాగింది. అలాగ ఏడ్చి ఏడ్చి ముఖంఅంతా లావై కండ్లు కూడ ఎర్రగా రాసాగింది. ఎంత మంది పదిలార్లు చెప్పినను తనగది నుండి బయటకు రాలేదు.

రాధకు ఎందుకో మనసులో తనకు తెలియకుండా బాధ ఆవేధన పీడించసాగింది. తన్ను ప్రేమించిన వ్యక్తి తన బావే అని తెలియగానే మనసు పరి పరి విధాలుగా ఆలోచించసాగింది. వారం రోజులు ఒక యుగం లాగ గడుపసాగింది. గోపిని చూడాలని మాట్లాడాలని, తన కష్టాలను దీనావస్థలను చెప్పి బోరున ఏడ్చి, గుండె బరువును దింపుకోవాలని బాధ పడసాగింది. కాని దశరధరావు యింటి నౌకర్లతో చెప్పి తన్ను ఎక్కడకు వెళ్ళనీయకుండా తను కట్టుదిట్టము చేశాడు

ఒకరోజు పట్నంలోని పెండ్లికొడుకును చూడటానికి దశరథరావు వెళ్ళాడు. ఆరోజు రాధ నౌకర్లతో చెప్పి సాయంకాలం రవిని చూడటానికి వెళ్ళింది.

దూరం నుండి రాధను చూడగానే పైరుకు నీరు పెడుతున్న రవి పనులన్ని వదలి పరుగెత్తుకొంటూ రోడ్డుమీదకు వచ్చాడు ఒక చెట్టు క్రింద ఎదురెదుగా వెంటనే ఆగిపోయి రెండు నిముషాలు ఒకరినొకరు చూచుకోసాగారు.

ఆలా చూస్తూనే రాధ కన్నీరు కట్టలను త్రెంచుకొని వస్తున్నా యిక వుండలేక 'బావా' అని బోరున ఏడుస్తూ రవిని కౌగలించుకొని అతను యింకా తన హృదయానికి దగ్గరకు రావాలని పెనవేసుకోసాగింది.

'బావా! నాకీ యీలోకంలో పనిలేదు. నిన్ను వదలివుండలేను బా! నీవే నా సర్వస్వం అని తెలిసినతర్వాత నీవే నాకు కావాలి' అని ఏడుస్తూ విలపించసాగింది.

రవి ఆ మాటలు వింటూ రాధ శరీరమంత కౌగలించుకొని నిమురసాగాడు. 'రాధ నాకు మాత్రం నిన్ను వదలి వుండాలని లేదు. మన శరీరాలు వేరైనా ప్రాణం మాత్రం ఒకటే' అని అక్కడవున్న చెట్టుక్రింద యిరువురు కూర్చొన్నారు.

రాధకు రవిని చూడగానే ఎంతగానో చెప్పాలని, ఎన్నెన్నో విషయాలువున్నా మనసులోనే దాచుకొన్నది. కాని అతన్నిచూడగా ఏది చెప్పలేక పోయింది. రవి ఒడిలో పడుకొని చేత్తొ గట్టిగా పట్టుకొని ఏడుస్తూ—

'బావ! నాజీవితంలో ప్రేమ అనేది ఎరుగను. ఎప్పుడూ చదువుల్లోనే నామనసు నిలిచింది. ఏ మగవానితోను మాట్లాడింది లేదు. కాని నిన్ను చూడగా నాలో ఒక విధమైన ప్రేమ,

ఆప్యాయత ఏర్పడింది. కాని...నిన్ను...నిన్ను చూడకుండా వుండలేక పోతున్నాను. నన్ను నీతో పాటు తీసుకువెళ్ళు స్వార్థంతో కూడిన యీ మనుషుల మధ్య వుండలేను.

గంజినీళ్ళు త్రాగి అయిన సంతోషంగా హాయిగా బ్రతుకుదాం. 'కాదనకు బావ' అని కాళ్ళను గట్టిగా పట్టుకొని బోరున ఏడుస్తూ చెప్పసాగింది.

రవి రెండు చేతులతో రాధ ముఖం దగ్గరకు తీసుకొని ఏడుస్తూ కన్నీరు తుడుస్తూ 'పిచ్చి దానా! మనము ఎక్కడికైనా వెళితేను సంతోషంగా వుంటామనుకొంటున్నావా? మా అమ్మ ఆ కథ నీకు తెలుసుగా అలాగే తల్లిపోలికలు కొడుక్కి వచ్చిందని, యీలోకం ఆడిపోసుకుంటుంది. ఆ అపవాదుతో నీ తండ్రి అమ్మానాన్న యిక యీలోకంలో వుంటారనుకొంటున్నావా? చెప్పు యింత మందికి అన్యాయం చేసి మనము ఏమి సౌఖ్యం పొందగలము చెప్పు' అని వస్తున్న దుఃఖమును ఆపుకోలేక మాట్లాడలేక పోయాడు.

మరి రెండు నిముషాలు తర్వాత 'భగవంతుడు ఎవరెవరికి ఎలాగ వ్రాసివుంటాడో అలాగే జరుగుతుంది. మనము ఎంతగా ఆరాటపడితేను జరుగుతుందా నీకునాకు ఎన్నడో మనసులు కలిసి, వివాహము జరిగినట్లు భావిస్తున్నాను. నీ శరీరానికి మీనాన్న వివాహము జరిపిస్తేనూ అది ఒక పెండ్లిలాగ వుంటుందే కాని, మనసులు ముడివేయబడవు కదా!' అని ఆరోజు చాలా సేపు వరకు యిరువురు తమ బాధలు చెప్పుకొని విలపించారు, ఏడ్చారు.

కాని అక్కడవున్న శిలలు, పైరులు, చెట్లు ఆ ప్రేమికుల గాధను విని మనసు కరిగి అవిగూడ ఏడ్చినవి గాని, హృదయము వున్న యీ మానవులు మాత్రము వారిని గురించి ఎవ్వరు అనుకొన్నది లేదు పాపం.

♦ ♦ ♦

దశరథరావు పూనానుండి రాగానే వారం రోజుల్లో ముహూర్తం పెట్టించుకొని వచ్చాడు. అబ్బాయి ఇంజనీరు లైన్ లో చదువుకొని వచ్చాడు. నెలకు మూడు వేలు జీతం. హైదరా




జుపిటర్ వారి అత్యుత్తమమైన తయారీంపులు!

♦ జుపిటర్ ఫైన్ ♦ వెస్టన్ ♦ షోర్
♦ హాల్ టెక్స్ ♦ విజయ్ ♦ కాస్మో

మీరు బనియన్లు కొనే ముందు "జుపిటర్" మార్కు వున్నదా అని చూచి కొనండి.

హైదరాబాదు - సికింద్రాబాదు మినహా అన్ని చోట్లలో ఏజెంట్లు కావలెను.

...............: తయారించువారు :...............

Grams: JUPITER Phone: 20670

Jupiter Knitting Company
Lakshminagar Main Road,
TIRUPUR - 638 602.

బాదులో వుద్యోగం. దశరథరావు తనకూతురు రాణిలాగ వుండాలని అల్లుడు గొప్పగా వుండాలని ఎక్కువ కట్నం యిచ్చి, యీ సంబంధం నిశ్చయం చేసుకొని వచ్చాడు.

ఒక వారం రోజులే వుండడం వలన పెండ్లి కార్యములు చురుగ్గా సాగుతూవుంది. రాధ తండ్రి మాటలకు తలవంచి యీ పెండ్లికి సమ్మతించింది. రవినిగాని వారి అమ్మానాన్నలుగాని, దశరథరావు పెండ్లికి పిలువలేదు.

కల్యాణ ఘడియరానే వచ్చింది. ఆ గ్రామం లోనే దశరథరావు వైభవంగా రాధా, గోపాల్ బి. ఇ. అను వరునకు యిచ్చి వైభవంగా పెండ్లి జరిపించాడు.

రాధకు పెండ్లికొడుకు తాళికడుతూ వుండగా 'యీ శరీరానికి తాళికడుతున్నాడే గాని మనసుకు కాదుకదా' అని మనసులోనే దుఃఖంతో అనుకొన్నది.

తన రూములో రాధ పెండ్లి అయి కూర్చొని వున్నది. రెండుగంటల్లో భర్తతో హైదరాబాదు వెళ్ళవలసివుంది. ఇంతలో ఒక అమ్మాయి 'అక్కా! ఈ వుత్తరం మీకు రవిబావ యిమ్మన్నారు' అని చెప్పి యిచ్చింది.

రాధ విప్పి మనసులోనే చదువసాగింది.

రాధ!

భగవంతునికి మనపై కరుణలేదు 'ఏవు చెప్పినట్టే ప్రేమించిన వాళ్ళ జీవితాలు తుదకు దుఃఖాంతాలే అవుతుందేమో? మనసా, వాచా నీవు భార్యగా ఏనాడో అయ్యావు. యీ జన్మకు అది చాలు రాధ! ఇక్కడ నీవునేను గడిపిన సంఘటనలే నా జీవితానికి తీపి గురుతులుగా నిన్నే స్మరిస్తూ నా జీవితాన్ని గడుపుతాను.

కాని నీవు ఎక్కడవున్నా, ఏవిధంగా వున్ననూ చల్లగా ఆరోగ్యంగా ఏకష్టం లేకుండా వుండాలి ఇదే నాకోరిక '

ఇట్లు,
''రవి''

* * *

...రాఘవరావు రూములోపలికి వచ్చి కన్నీటితో వున్న రాధాదేవిని చూచి 'రాధాదేవి గారు...రాధాదేవిగారు' అని రెండు మూడు సార్లు పిలిచాడు.

ఆ మాటలువిని రాధాదేవి పైకి చూసి కన్నీరు తుడుచుకొని 'ఏమండి రాఘవరావు గారు!' అని కంగారుగా అనసాగింది.

'అమ్మా మీకు కష్టాలు వుండామ్మా! యీ సంస్థ పతనమౌతూవుండగా, మీ మంచి తనంతో తీర్చి దిద్ది మాకందరికి ఒక దారి చూపించిన మీకు కష్టాలు వుండా చెప్పండి' అని బాధగా అడిగాడు రాఘవరావు

ఎదురుగావుండే కుర్చీలో కూర్చొన్న రాఘవ రావును చూసి రాధాదేవి 'మీరు పెద్దలు నాకు తండ్రిలాంటి వారు నేను ఆడదాన్ని నాకు ఆశలు ఆశయాలు వుంటుంవి కదా! కాని...కాని... ఎందుకో నా జీవితంలో సుడిగాలి లేచింది. అటు ప్రేమించినవారికి దూరమైయ్యాను. అని చెప్పలేక పోయింది.

( ఇంకావుంది )

[ముఖ్య గమనిక : ఈ కథలోని పేర్లు సంఘటనలు కేవలం కల్పితం. ఎవరిని వుద్దేశించి వ్రాసినది కాదు. ఇది దేనికి అనువాదము అనుకరణ కాదు ఈ రచన స్వీయరచన ] -రచయిత్రి.